





# కొండబిట్రగుంటలో పోటెత్తిన భక్తజనం



**బిట్రగుంట, డిసెంబరు 23 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరుడిని ఉత్తరద్వారంలో దర్శించుకున్నారు. ముక్కోటి ద్వారదర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో క్యూలు ఏర్పాటు చేసి స్వామి వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. విష్ణుమూర్తికి ప్రత్యేక శనివారమైన ముక్కోటి ఏకాదశి రావడంతో భక్తులు ద్వారదర్శనానికి అధిక సంఖ్యలో విచ్చేశారు. వేకువజామున 2.30 గంటలకు సుప్రభాత సేవతో మొదలై వైకుంఠ ద్వారదర్శనం ఉదయం 4.30 గంటల నుండి పది గంటల వరకు భక్తులకు అందుబాటులో వుంచారు. మధ్యాహ్నం అన్నదానం, సహస్ర దీపాలంకరణ, ఊంజల్ సేవ శ్రీ స్వామి వారికి, అమ్మవార్లకు నిర్వహించారు. దేవస్థాన పాలకమండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణలు ఈ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి నుండే దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల నిర్వహణకు పూరైన ఏర్పాట్లు



**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య** ఈనెల 26నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల నిర్వహణకు అన్నీ ఏర్పాట్లను పూరిచేయటం జరిగిందని కార్పోరేషన్ కమిషనర్ వికాస్‌మర్మత్ తెలిపారు. శనివారం నగరంలోని స్దానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగనంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా ముందస్తు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణస్దాయి నుండి క్రీడలను , క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను నిర్వహించనుందన్నారు. ఈ క్రీడాపోటీల నిర్వహణపై అందరికి అవగాహన కల్పిచేందుకు రెండురోజుల ముందు నుండి ముందస్తు ఏర్పాట్లను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికవరకు వివిధ క్రీడల్లో పాల్గొనేందుకు 1.8లక్షలమంది క్రీడాకారులు వారి పేర్లను నమెదు చేసుకోవటం జరిగిందన్నారు. ఇంకా పాల్గొనాలనుకునేవారు 1902కు లేదా వారి దగ్గరలోని సచ్చివాలయాల్లో కి పేర్లను నమెదుచేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 333 మైదానాలను క్రీడలకు అనువుగా సిద్దంచేశామని, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచి వారికి నగదు పురసారంతోపాటూ జ్ఞాపికలను అందించనున్నామన్నారు. అందరూ పాల్గొని ఈ పోటీలను విజయవంతంచేయ్యాలన్నారు. తొలుత స్టేడియం ఆవరణలో ఏర్పాటుచేసి సెల్ఫీబూత్‌లో సెల్ఫీలు తీసుకుని బూత్‌ని ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి సాంభశివారెడ్డి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, జిల్లా విద్యాశాఖ అధికారి గంగా భవాని, డిఎస్‌డిఓ ఆర్‌కె.యరిరాజ్, యోగా గురువులు స్వప్న, ప్రసన్న, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తులకు హెచ్‌ఎల్‌ఏ పరీక్షలు

**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త- వైద్యం** తలసేమియా వ్యాధి భారిన పడిన చిన్నారులకు మద్రాస్ బస్టాండ్ సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖలో శనివారం హెచ్‌ఎల్‌ఏ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ నెల్లూరు రెడ్ క్రాస్ కార్యాలయం ఈ సందర్భంగా పారా మెడికల్ సిబ్బంది, వైద్యుల ఆధ్వర్యంలో చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు హెచ్‌ఎల్‌ఏ టైపింగ్ పరీక్షలు చేశారు. ఒక్కొక్క కుటుంబానికి సుమారు రూ.25వేల రూపాయలు ఖర్చయ్యే హెచ్‌ఎల్‌ఏ టెస్టులను రెడ్ క్రాస్ ఉచితంగా ఇస్తుందని పర్వతరెడ్డి పేర్కొన్నారు. ఈ టెస్టుల్లో అర్హత పొందిన చిన్నారులకు తల్లిదండ్రుల అనుమతితో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సను ఉచితంగా చేయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చిన్నారులకు తలసేమియా సర్టిఫికేట్లను అందజేసి బోన్ మ్యార్ ట్రాన్స్ ప్లాంటేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నెల్లూరు రెడ్‌క్రాస్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధి బాధిత చిన్నారులను రెడ్‌క్రాస్ అక్కున చేర్చుకుని అలాంటి వారందరికి అండగా ఉంటూ ఉచితంగా రక్త మార్పిడి చేయడంతో మందులు, భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నామని చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. తలసేమియా చిన్నారులు సాధారణ జీవితాన్ని గడిపేందుకు 35 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సను దాతల సహకారంతో ఉచితంగా చేస్తున్నామన్నారు. అందుకు సంబంధించి ఈ రోజు రాష్ట్రం నలుమూలల నుంచి 300 మంది చిన్నారులు రిజిష్టర్ చేసుకున్నారు. హాజరు అయిన అందరికి ఉచితంగా హెచ్‌ఎల్‌ఏ టైపింగ్ టెస్టులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మెడికల్ టెస్టులో ఎంపికైన బాధిత చిన్నారులకు చికిత్స చేయించి వారు తిరిగి సాధారణ జీవితాన్ని గడిపేందుకు రెడ్‌క్రాస్ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు దాకారపు రవి ప్రకాష్, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్, గుణపాటి ప్రసాద్‌రెడ్డి, చామర్తి జనార్ధన్‌రాజు, గంధం ప్రసన్నాంజనేయులు కలికి శ్రీహరిరెడ్డి, తలసేమియా అడ్వైజర్ డాక్టర్ హరిత, కన్వీనర్ డాక్టర్ సీత, మేనేజ్‌మెంట్ కన్వీనర్ టి.భాస్కర్‌రెడ్డి, వైఆర్‌జీకేర్ కన్వీనర్ పి.లోకేష్ కోకన్వీనర్ షేక్ పర్వీన్, తలసేమియా సబ్ కమిటీ సభ్యులు, సెక్రటరీ మస్తానయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం




**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త- వైద్యం** లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్య నేరమని, అందుకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య హెచ్చరించారు. శనివారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ కార్యాలయ సమావేశ మందిరంలో పీసీ, పీఎన్‌డీటీ స్కానింగ్ కేంద్రాల గైనకాలజిస్టులు, ఐడియాలజిస్టులతో సమావేశాన్ని పెంచలయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ చట్ట పరిధిలో స్కానింగ్ కేంద్రాలను నడుపుకోవాలని, స్కానింగ్ కేంద్రాలపై నిఘా ఉంచామని హెచ్చరించారు. లింగ వివక్ష తగదని, స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా ఉండడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ యు.సుజాత పట్నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్, గైనకాలజీ ఏసీఎస్‌ఆర్ మెడికల్ కళాశాల వారు పీసీపీఎన్డిటీపై, చట్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కల్పించారు. అదనపు డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలి, డెమో అధికారులు మాట్లాడుతూ ఆడ పిల్లలపై నిరాధరణ తగదని, స్త్రీ సమాజంలో తన స్వయం సమృద్దిని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫోగ్రామ్ అధికారులు డాక్టర్ దయాకర్, డాక్టర్ బ్రిజిత, డాక్టర్ నవీన్, డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఎన్జీవో ప్రతినిధులు, ఈసీపీఎన్‌డీటీ కమిటీ సభ్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు తెలిపారు.

## జై శ్రీరామ హనుమాన్ భక్తబృందం ఆధ్వర్యంలో ప్రసాదాల వితరణ




**నెలూ ్లరు, డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య** ముకో ్కటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం నగరంలోని స్థానిక రంగనాయకులపేట శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో జైశ్రీరామ హనుమాన్ భక్తబృందం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారుచేయించిన ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నెలూరు నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొని భక్తులకు ప్రసాధాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జైశ్రీరామ హనుమాన్ భక్తబృందం ఆద్వర్యంలో ముకో ్కటి సందర్భంగా ఆలయానికి విచ్చేసే భక్తులకు ప్రసాదాలను వితరణ చేయటం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో వీరు మరిన్ని సేవా కార్యాక్రమాలు చేయ్యాలని ఆయన కోరారు. నిర్వాహకులు పాదర్తి బాలాజీ, పాదర్తి సాయిబాబా, బి.శ్రీనివాసులు, టి.కిషోర్‌కుమార్, అఖిలాష్, బాలసుబ్రమణ్యంలు మాట్లాడుతు తమ సంస్థఆ ఆధ్వర్యంలో గత 9 సంవత్సరాలుగా ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ఆశీస్సులతో ఈ ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ప్రస్తుతం ప్రత్యేకంగా తయారు చేయించిన 55వేల డ్రైఫ్రూట్ లడ్డు, 1000 కేజీల పులిహోరను భక్తులకు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేసిన అందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ పాలక మండలి సభ్యులకు, కార్యనిర్వహణ అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండుగగా ముక్కోటిఏకాదశి











**నెల్లూరు,డిసెంబరు 23 ప్రభాతవార్త-విద్య** నగరంలోని వైష్ణవాలయాల్లో ముక్కోటి ఏకాదశి శోభతో ఆలయాలు కికకిటలాడాయి. నగరంలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయం, మాగుంటలేఅవుట్‌లోని శ్రీ వెంకటేశ్వరసామి ఆలయం, వెకంటేశ్వరపురంలోని వెంకటేశ్వరుని ఆలయం, వేదాయపాలెంలోని శ్రీరామాలయం లతోపాటూ అనేక ఆలయాల్లో దక్షిణదా ్వర దర్శనానికి భక్తులు పోటెత్తారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగనాధుని దివ్యదర్శనానికై భక్తులు తెల్లవారు జామునుండి క్యూలైన్‌లో వేచి ఉన్నారు. ఆగమశాస్త్ర నియాల ప్రకారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య దక్షిణ ద్వారం తీయగా భక్తులు ద్వారం గుండా గుడిలోకి ప్రవేశించి శ్రీ తల్పగిరి రంగనాథస్వామిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణలను గావించి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాలక మండలి సభ్యులు మంచికంటి శ్రీనివాసులు, పిన్నపరెడ్డి రాజేంద్ర, శ్రీనివాసులు, రమణయ్య, మాధవి, లక్ష్మీ, ప్రియ, పద్మజ, గోపి, కోట సూర్యనారాయణ, మంచికంటి శ్యామ్, ఈఓ వెంకటేశ్వర్లు, ఆలయ అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోలు: నందా మాల్యాద్రి

# హత్య జరిగిన 24 గంటల్లో ముద్దాయిల్ని అరెస్ట్ చేశాం




**కావలి, డిసెంబరు 23 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు ఆటోనగర్‌లో హత్య జరిగిన 24 గంటల లోపే నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపామని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హత్య జరిగిన వివరాల్ని వెల్లడించారు. ఈ సంఘటనలో కావలి రామమూర్తిపేటకు చెందిన పుల్లా సుబ్బారెడ్డి, చలంచర్ల విజయ్‌రెడ్డి అలియాస్ విజయ్‌కుమార్, పుల్లా అనూష, చలంచర్ల సౌందర్యలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని తెలిపారు. పుల్లా సుబ్బారెడ్డి వద్ద చీటీలు వేసినట్లు హత్యగావింపబడ్డ సూరిశెట్టి సురేష్ 11 లక్షల రూపాయలు అప్పు ఇచ్చాడన్నారు. అదే విధంగా సుబ్బారెడ్డి మరికొంత మంది వద్ద డబ్బులు అప్పుగా తీసుకున్నాడన్నారు. చీటీ తాలూకు డబ్బులు చెల్లించకుండా, అప్పు తీసుకున్న వారికి డబ్బులు చెల్లించకుండా సుబ్బారెడ్డి తిరుగుతున్నాడన్నారు. సుబ్బారెడ్డికి చెందిన ముసునూరులోని ఆటోనగర్‌లో హత్యగావింపబడ్డ సూరిశెట్టి సురేష్ కుటుంబం నివసిస్తుందన్నారు. లక్ష్మి ప్రసన్న దగ్గర కొన్న ఈ ఇల్లు చెల్లదని ఖాళీ చేయమని వారం రోజుల క్రితం పుల్లా సుబ్బారెడ్డి, అతని భార్య అనూషలు సూరిశెట్టి సురేష్‌కు హెచ్చరికలు చేశారన్నారు. తాము చేసిన అప్పులకు ఈ ఇల్లును అమ్మి బాకీలు కడతామని చెప్పారన్నారు. ఖాళీ చేయకపోతే తమ బంధువు చలంచర్ల విజయ్‌రెడ్డితో మిమ్మల్ని చంపిస్తామని బెదిరించారన్నారు. ఈ నేపధ్యంలో ఈ నెల 22వ తేది ఉదయం 11 గంటలకు సూరిశెట్టి సురేష్‌ను పథకం ప్రకారం చంపాలనే ఉద్దేశంతో పుల్లా సుబ్బారెడ్డి, అతని భార్య అనూష, సుబ్బారెడ్డి బంధువైన చలంచర్ల విజయ్‌రెడ్డి, అతని భార్య సౌందర్యలతో సూరిశెట్టి సురేష్ ఇంటికి వెళ్లారన్నారు. సూరిశెట్టి సురేష్ భార్య వాణితో ఇల్లు ఎందుకు ఖాళీ చేయలేదని గొడవ పెట్టుకున్నారన్నారు. అదే సమయంలో సూరిశెట్టి సురేష్ మోటార్‌బైక్ మీద ఇంటికి రావడం జరిగిందన్నారు. చంపండి సురేష్‌నంటూ వారు కలబడ్డారన్నారు. పథకం ప్రకారం సుబ్బారెడ్డి భార్య అనూష తనతో పాటు తెచ్చుకున్న సంచిలో నుంచి కత్తిని తీసి చలంచర్ల విజయ్‌రెడ్డికి ఇచ్చిందన్నారు. విజయ్‌రెడ్డి కత్తితో విచక్షణారహితంగా పొడవడంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. అడ్డు వెళ్లిన మృతుడి కుమార్తె సుష్మ, నాగిశెట్టి శ్రీనివాసులు, అతని కుమారుడు నాగిశెట్టి పవన్, అతని మేనమామ మామిడాల సుధాకర్‌లపై చలంచర్ల విజయ్‌రెడ్డి కత్తితో పొడిచి గాయాలపాలు చేశారన్నారు. అంతేకాకుండా మృతుడి భార్య వాణిని,ఆమె అల్లుడు రవితేజాను, లక్ష్మిప్రసన్నను, ఆమె భర్త సుబ్బనాచారిని, మరికొంతమందిని విజయ్‌రెడ్డి కత్తితో పొడవబోగా తప్పించుకొని పారిపోయారని డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. ఈ హత్యోదంతంలో ముద్దాయిలను చాకచక్యంగా అరెస్ట్ చేసిన కావలి రూరల్ సిఐ యం.రాజేష్, రూరల్ ఎస్ఐ సుమన్, సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో డిఎస్పీతో పాటు రూరల్ సిఐ యం.రాజేష్ పాల్గొన్నారు.

# రూ.5కోట్లుతో అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

**వలేటివారిపాలెం డిశంబరు 23 ప్రభాతవార్త** మాలకొండ శ్రీ మాలా ్యద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధిలోని లక్ష్మీఅమ్మవారి ఆలయాన్ని సుమారు రూ.5కోట్లతో పునర్మించనున్నట్లు కందుకూరు ఎమ్మెల్యే ఎం.మహీధర్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు విడుదలైనాయని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. శనివారం మాలకొండలో రూ.1.7కోట్లుతో నిర్మించిన లడ్డుతయారీ భవనం, మరుగుదొడ్ల నిర్మాణ భవనాలకు ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మాలకొండ విచ్చేసిన ఎమ్మెల్యేమహీధర్‌రెడ్డిని మంగళ ్వాయిద్యాలతో ఆలయ ఏసీ శ్రీనివాసరావు స్వాగతించారు.తొలుత కొండ కింద రూ.104లక్షల తో నిర్మించిన లడ్డుతయారీ భవనాన్ని ఆయన వేదమంత్రాల మధ్య రిబ్బన్‌కత్తిరించి ప్రారంభించారు. .ఈ సందర్భంగా ఎమ్యెల్యే మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరుగుతున్న పనులును భక్తులకు అంకితం చేయడం, కొత్త పనుల నిర్మాణాలపై సమీక్షచేయు నిమిత్తం ఈ రోజు ఈ కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు చెప్పారు. కొండశిఖరంపై గల అమ్మవారి ఆలయ విస్తరణకు విధివిధానాలు ఖరారైనట్లు తెలిపారు.రూ.5కోట్లుతో చేపడుతున్న మెట్ల మార్గంను త్వరతిగతిన ఆధునీకిరిస్తున్నట్లు తెలిపారు.దేశంలో పెద్దపెద్ద దేవాలయాల్లో జరిగే అన్నప్రసాదవితరణకు ధీటుగా మాలకొండలో సకలసౌకర్యాలతో సేవకుల సహకారంతో భక్తులమనోభావాలకు భంగం లేకుండా అన్నవితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సహకారంతో కొండపైకి ఉచిత బస్సుసౌకర్యం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. మాలకొండ లో అన్నదాన కార్యక్రమం నిరాటంకంగా సాగెందుకు ముందుజాగ్రర్తగా రూ.6కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్స్ ఉన్నట్లు తెలిపారు.అదేవిధంగా భక్తుల విరాళాలు రూ.30కోట్లు నిధులు పైగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈఈ సతీష్ డీఈ,ఈఈలు అభివృద్ధిపనులుగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంటూరి భారతి,వైసీపీ నేతలు ఇంటూరి హరిబాబు, అనుమోలు వెంకటేశ్వర్లు, యాళ్ల శివకుమార్‌రెడ్డి, సంజీవరెడ్డి, బాపతు మాలకొండారెడ్డి,ఎల్లయిసీ మాల్యాద్రి ప్రగడా వెంకటేశ్వర్లు,గురిజాల కిష్టయ్య, దేగా బుజ్జి, ఓబులకొండయ్య,అనుమోలు వెంకటస్వామి,కుమ్మర మాల్యాద్రి,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మరుగుదొడ్లుభవనాలను ప్రారంభించిన నేతలు:**
అభివృద్ధిపనులు ప్రారంభం నిమిత్తం మాలకొండ వచి ్చన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి భక్తులు అడుగడుగున నీరాజనాలు పలికారు. ఆలయ అభివృద్ధిపై పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేశారు.వివిద ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే మాలకొండలో అందుబాటులో ఉండడంతో ఆయన కరచాలనానకి, పోటోలకు పలువురు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.ఈ కార్యక్రమానకి హాజరైన భక్తులతోపాటు స్దానిక ప్రజాప్రతినిధులను కార్యకర్తలను ఆయన పేరుపేరునా పలకించారు. కొండపైన పురుషులకు,స్రీలకు వేరువేరుగా సుమారు రూ.75లక్షలుతో నిర్మించిన స్రీల మరుగుదొడ్ల భవనాన్ని జెడ్పీటీసీ ఇంటూరి భారతి,పురుషుల మరుగుదొడ్ల భవనాన్ని సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లుచేత ప్రారంభింపచేశారు.అదేవిధంగా మాలకొండలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. లడ్డుకౌంటర్ దగ్గరకెళ్లి లడ్డుప్రసాద నాణ్యతా ప్రమాణాలను నిశితంగా పరిశీలించారు. గర్భగుడిలోని క్యూలో గల భక్తులతో మాట్లాడారు.క్షౌరశాల,అన్నదాన వితరణ శాల.అంగళ్ల పనితీరును అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.నర్మగర్భంగా వారికి పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీ కె.బి శ్రీనివాసరావుతోపాటు పలువురు అధికారులు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే



**నెల్లూరు డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** మహిళల అభ్యున్నతి రిజర్వేషన్‌తోనే సాధ్యం అవుతుందనే ముందస్తు ఆలోచనతో నందమూరి తారక రామారావు వారికి యాభై శాతం రిజర్వేషన్ కల్పించారని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లు ఉద్ఘాటించారు. శనివారం నగరంలోని జీపిఆర్ గ్రాండ్ కళ్యాణమండపంలో ఐటీడీపీ, బాలకృష్ణ అభిమాన సంఘ నాయకులు సంయుక్తంగా నిర్వహించిన సింహపురి స్త్రీశక్తి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సోమిరెడ్డి, పొంగూరు, వెంకటరమణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అజీజ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహళలు భారీసంఖ్య పాల్గొన్నారు. ఈ సందర్భం సోమిరెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని చంద్రబాబు ఆలోచన చేస్తుంటారని సోమిరెడ్డి తెలిపారు. మేము రానున్న 2024 ఎన్నికలు గురించి ఆలోచిస్తుంటే, చంద్రబాబు మాత్రం భవిష్యత్తు గురించి ఆలోచన చేస్తున్నారని వివరించాడు. అందులో భాగంగానే మహిళల కోసం దీపం అనే పథకాన్ని తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ ప్రవేశపెట్టిన మద్యం వల్ల ఎంతోమంది మహిళల తాళిబొట్లు తెగిపోతున్నాయని ఆరోపించాడు. ఎన్నో కుటుంబాలు మద్యం వల్ల మహిళలు ఒంటరి వారై బిడ్డలను చదివించుకోలేక కూలీలుగా బ్రతుకులను వెళ్ళదీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. రాష్ట్రంలో అరాచక రాజ్యం కొనసాగుతోందని, దానిని అంతమొందించాలంటే ప్రతిఒక్క మహిళ రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి చంద్రబాబుని సీఎంని చేయాలని కోరాడు. నారాయణ మాట్లాడుతూ నేను పూరిగుడిసెలోనే చదువుకుని నేడు స్థాయి ఎదిగానంటే అది చదువుతోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రతిఒక్క ఆడబిడ్డను కుటుంబంలోని ప్రతి మహిళ చదివించాలని ఆయన సూచించాడు. తాను మంత్రిగా ఉన్నప్పుడు 88లక్షల డ్వాక్రా మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందచేశానని ఆయన గుర్తుచేశాడు. చంద్రబాబుకు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని తపిస్తుంటాడని నారాయణ అన్నాడు. అందులో భాగంగానే డ్వాక్రా మహిళలకు ఇసుక డిస్ట్రిబ్యూషన్‌ని అప్పగించామన్నాడు. ఎన్టీఆర్ తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ వల్ల చాలామంది నేడు రాజకీయాల్లో రాణిస్తున్నారన్నాడు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తానన్నాడు. అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, దానివల్లే ఎంతోమంది గతంలో భావితరాలు లబ్ధిపొందారన్నారు. బాబు అయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నాడు. టీడీపీని స్థాపించి ఆడబిడ్డలక ఆస్తిలో సమానహక్కు కల్పించిన ఏకైకవ్యక్తి రామారావని కొనియాడాడు. అందరి కుటుంబాల్లో ఎన్నో సంక్షోభాలు వస్తూ పోతూంటాయని, వాటన్నింటిని అధిగమించి కుటుంబాన్ని గాడిలో పెట్టగలిగే శక్తి ఒక్క స్త్రీకే ఉంటుందన్నారు. జగన్ అతని ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని ఇర్రిఫెరబుల్ డ్యామేజ్ చేశారని, సీఎం ఎవరు కూర్చున్నా రాష్ట్రాన్ని కాపాడలేరని, అనుభవం ఉన్న చంద్రబాబు మాత్రమే అందుకు సాధ్యం అవుతుందన్నాడు. చంద్రబాబు అనుభవం, యువశక్తి నారా లోకేష్ కాంబినేషన్లో ఏపీ గాడిలో పడుతుందని అబ్దుల్ ఖరాఖండిగా చెప్పాడు. పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను రద్దుచేసిన ఘనుడు జగన్ అని అజీజ్ మండిపడ్డాడు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సమయంలేదని, యుద్ధం ఆసన్నమైందని, కేవలం మనకున్న సమయం 50రోజులు మాత్రమే ఉన్నాయని, ఈ సమయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళి టీడీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నాడు. ఈ నాలుగున్నరేళ్ళలో వైసీపీ చేసిన అరాచకాలు, దౌర్జన్యాలను ప్రజలకు తెలియచేయాలని శ్రీధర్‌రెడ్డి చెప్పాడు. టీడీపీ అధికారంలోకి వస్తానే ప్రజలందరికి సుపరిపాలన అందిస్తామన్నాడు. మాజీమేయర్ భానుశ్రీపై అట్రాసిటీ కేసు పెట్టడం సిగ్గుచేటని ఆయన అన్నాడు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు 14దేశాల్లో తిరిగి, ఆయా దేశాల్లోని పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఎంతో శ్రమించాడన్నారు. ప్రస్తుత సీఎం జగన్ ఏదేశంలో తిరిగి ఎన్ని పరిశ్రమలను తీసుకొచ్చాడో చెప్పాలని ప్రశ్నించాడు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన మహిళలు, నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వార దర్శనంలో శ్రీఆత్మరామస్వామి వారు



**సంగం డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ముక్కోటి పర్వదినం పురస్కరించుకొని సంగం మండలం అన్నారెడ్డి పాళెం గ్రామంలోని శ్రీసీతా లక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారు వైకుంఠ ద్వార దర్శనంలో గరుడవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.

## పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు




**బుచ్చి డిసెంబర్ 23 ప్రభాతవార్త :** నారాయణపురం (దక్షణమిట్ట) స్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో నిర్వహించారు. ముందుగాకేకునుకట్ చేసి ఉపాధ్యాయులు విద్యార్థులకు తినిపించారు.ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతు విద్యార్ధులందరికి ఏసు క్రీస్తు దీవెనలు ఉండాలని ఆశీర్వదించారు. అన్ని మతాలకు సంబందించిన పండుగలు వాటి విశిష్టత గురించి ఆయన విద్యార్ధులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో చిన్నారుల వేషదారణలు ఆకట్టుకున్నాయి.ప్రజలందరు కలిసిమెలిసి చేసినందుకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అందరు కలిసి సహపంక్తి బోజనాలు చేశారు.

## విజయ్‌కుమార్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలి



**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ బీఎల్‌ఏ సూరిశెట్టి సురేష్‌ని హత్య చేసిన వైసీపీ నేత విజయ్‌కుమార్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ డిమాండ్ చేశారు. వైసీపీ నేత విజయ్‌కుమార్‌రెడ్డి చేత హత్యగావిచబడిన సూరిశెట్టి సురేష్ కుటుంబ సభ్యులైన సుధాకర్, శ్రీనివాసులు, పవన్, సుష్మితలను నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లను కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మెరుగైన వైద్యం, వసతులు కల్పించాలని డాక్టర్లను, హాస్పిటల్ సిబ్బందిని కోరారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ టీడీపీ నేత సూరిశెట్టి సురేష్, అతని కుటుంబ సభ్యులు 5 మందిపై వైసీపీ నేత విజయ్‌కుమార్‌రెడ్డి అతి కిరాతకంగా దాడి చేశారని తెలిపారు. వైసీపీ పార్టీ హత్యలు, రౌడీ యిజాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిని పెంచి పోషిస్తుందని ఆరోపించారు. వైసీపీలో ఇది ఆనవాయితీగా మారిందన్నారు. వారిరువురి మధ్య వ్యక్తిగత కారణాలు ఉన్నాయా మరి ఏవైనా ఉన్నాయా అనేది పక్కన పెడితే వైసీపీ నేతలు ఎంతటి దారుణాలకు ఒడిగడతారని దానికి ఇది ఒక నిదర్శనం అని అన్నారు. అధికార పార్టీలో ఉంటే ఎటువంటి పాపాలైనా చేస్తారా అని, వారు చేసిన పాపాలను పార్టీ నేతలు ప్రోత్సహిస్తున్నారా అని వారు ప్రశ్నించారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సురేష్‌ను పరామర్శించారని హత్య జరిగిన వ్యక్తిని పరామర్శిస్తే సరిపోదని, చేసిన వారిని కఠినంగా శిక్షించే చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ మనుషులు మంచి పనులు చేస్తే ప్రోత్సహించాలి గాని హత్యలు, రౌడీయిజం చేసే వారిని ప్రోత్సహించకూడదని అన్నారు. ఇలాంటి వారిని పెంచి పోషించడం మంచి సంస్కృతి కాదని హితవు పలికారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ శుక్రవారం కావలి పట్టణం, ముసునూరులో జరిగినటువంటి సంఘటన మనసును కలిచివేసిందని, వైసీపీ సహకారంతో ఇటువంటి సంఘటనలు జరగడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. ఇటువంటి అత్యంత దారుణమైనటువంటి సంఘటనలు వైసీపీ ప్రభుత్వంలో సర్వసాధారణమైపోయాయని, మన్నంగిదిన్నే గ్రామంలో తెలుగుదేశం పార్టీ బీఎల్‌ఏగా కీలక పాత్ర పోషిస్తున్నటువంటి సూరిశెట్టి సురేష్‌ను అతికిరాతకంగా కత్తితో పొడిచి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గ్రామ ప్రజలంతా భయబ్రాంతులై పోయారని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## క్రిస్మస్ రోజుల్లో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త– వైద్యం :** క్రిస్మస్ రోజుల్లో కూడా విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని విద్యుత్ శాఖ నెల్లూరు జిల్లా పర్యవేక్షణ అధికారి వి.విజయన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24,25వ తేదీలు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సెలవుదినం ఐనప్పటికి జిల్లాలోని విద్యుత్ బిల్లులు వసూళ్లు చేయ అన్ని కేంద్రాలు యధావిధిగా పని చేస్తాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## 10వ తరగతి విద్యార్ధులకు స్టడీ మెటీరియల్ అందించిన ఉపాధ్యాయురాలు వాణి



**ఉదయగిరి,డిసెంబర్23,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం బిజ్జంపల్లి గ్రామంలోగల జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించిన కె.వాణి తమ సొంత నిధులతో 10వ తరగతి విద్యార్ధుల కొరకు యుటిఎఫ్ స్టడీ మెటీరియల్‌ను విద్యార్ధులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,యుటిఎఫ్ నాయకులు ఫణిరాజు,సుబ్బారెడ్డి పాల్గొన్నారు.10వ తరగతి విద్యార్ధులకు సాయంత్రం స్టడీఅవర్‌లో అల్పాహారం అందించే విధంగా సదుపాయాలను సమకూర్చారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్ధులు స్టడీ మెటీరియరల్ అందించిన వాణికి,అల్పాహార సదుపాయం అందించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యాయురాలు కె.వాణి మాట్లాడుతూ మనుముందు రోజుల్లో విద్యార్ధులకు అవసరమైన సదుపాయాలు సమకూర్చడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు.

## 12వ రోజుకు చేరిన అంగన్వాడీ కార్యకర్తల ధర్నా




**ఉదయగిరి,డిసెంబర్23,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ధర్నా 12వ రోజుకు చేరుకుంది.ఇప్పటికే పలు కార్మిక సంఘాలు,దళిత సంఘాలు,రాజకీయ పార్టీలు అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావంగా తమ మద్దతు తెలిపారు.రైతునాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు తహశీల్దార్ కార్యాలయంలో ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయానికి ఉన్న మెయిన్ గేట్‌లో నిలబడి ధర్నా నిర్వహిస్తూ కార్యాలయంలోపలికి వాహనాలు,ప్రజలు పోకుండా అడ్డుకున్నారు.ఈ సందర్భంగా కాకు వెంకటయ్య మాట్లాడుతూ అంగన్వాడీలకు జరిగిన అన్యాయాన్ని తక్షణమే ప్రభుత్వం గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని, లేకుంటే మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద తమ ధర్నాకు ఉదృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలపరిధిలోని గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.

## ఏపిఆర్ఎస్ గండిపాలెంలో ఉపాధ్యాయ పోస్టులకు ధరఖాస్తులు

**ఉదయగిరి,డిసెంబర్23,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామంలోగల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో గెస్ట్ ఉపాధ్యాయ పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలని పాఠశాలప్రిన్సిపల్ జె.పుష్పరాజు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ పాఠశాలలోని బాలురకు ఇంగ్లీష్ మీడియంలో బోధించేందుకు పిజిటి సోషల్ స్టడీస్ఉపాధ్యాయుడు,స్టాఫ్‌నర్స్ కావాల్సి ఉందని ఆయన తెలిపారు.పిజిటి సోషల్ స్టడీస్ సబ్జెక్టుకు గ్రాడ్యుయేషన్,బిఈడి,టెట్ అభ్యర్ధులు 2018డిఎస్సీ గైడెన్స్ ప్రకారం అర్హులని తెలిపారు.స్టాఫ్‌నర్స్‌కు బిఎస్సీ నర్సింగ్,ఇతరఅర్హతలు కలిగి ఆసక్తి గల అభ్యర్ధులు ఈ నెల 28లోపు తమ వివరాలతో కూడిన అప్లికేషన్ ఫారం అర్హతలు కలిగిన జిరాక్స్‌పత్రాలను పాఠశాలలో సమర్పించాలని కోరారు.జిల్లా ఉపవిద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో కమిటీ ద్వారా డెమో తరగతులు,రాత పరిక్ష అధారంగా అభ్యర్ధులను ఎంపిక చేస్తామని ప్రిన్సిపల్ జె.పుష్పరాజ్ తెలిపారు.

## వైకుంఠ ద్వార దర్శనంలో శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి



**బుచ్చి డిసెంబర్ 23 ప్రభాతవార్త :**ముక్కోటి పర్వదినం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం రామకృష్ణా నగర్‌లో ఉన్న శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు శేషవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు వేకో జామునుండే స్వామి వారి దర్శనం కొరకు వేచి ఉన్నారు.స్వామి వారు వైకుంఠ ద్వారదర్శనంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలను కమీటి వారు పర్యవేక్షించారు.

## ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో కావలి సత్తాని చాటిచెప్పాలి




**కావలి, డిసెంబరు 23 ప్రభాతవార్త** ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో అందరు పాల్గొని కావలి సత్తాని చాటిచెప్పాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఆడుదాం ఆంధ్రా క్రీడలపై విద్యార్థులతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడలకు పెద్దపీట వేశారన్నారు. ఎంతో ప్రతిష్టాకరంగా ఆడుదాం ఆంధ్రా క్రీడల కార్యక్రమా న్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ నెల 26వ తేది నుంచి ఐదు రకాల క్రీడా పోటీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ క్రీడలలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ప్రతిభను చాటిచెప్పి బహుమతులను కైవసం చేసు కోవాలన్నారు. భారతదేశంలో ఎక్కడా జరగని విధంగా ఆడుదాం ఆంధ్రా క్రీడలు కార్యక్రమాన్ని సియం జగన్న పెద్ద స్థాయిలో ఏర్పాటు చేసి క్రీడాకారులలో దాగి వున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం జరుగు తుందన్నారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడలలో కూడా పాల్గొనాలన్నారు. క్రీడా పోటీలు మహిళలు, పురుషులకు వేర్వేరుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. 12 కోట్ల రూపాయల బహుమతుల్ని విజేతలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీ ఆర్డీవో కార్యాలయం నుంచి ప్రారంభమైంది. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, తహశీల్దార్ కె.మాధవరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కావలి జనసేన పార్టీ అభ్యర్ధి రేసులో మువ్వల రవీంద్ర



**కావలి, డిసెంబరు 23 ప్రభాతవార్త** జనసేన పార్టీ కావలి నియోజకవర్గ అభ్యర్ధి రేసులో మువ్వల రవీంద్ర రాజకీయ పైరవీలు చేయడంలో నిమగ్నమయ్యారు. కావలి సీనియర్ న్యాయవాది, కాపు నేత మువ్వల వెంకట నారాయణ తనయుడు హైకోర్టు న్యాయవాది మువ్వల రవీంద్ర జనసేన కావలి టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ నేత నాదెండ్ల మనోహర్ ఆయనను పిలిపించారు. పోటీపై చర్చలు జరిపారు. తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని నాదెండ్ల మనోహర్‌కు తెలిపారు. త్వరలో పవన్‌కళ్యాణ్‌ను కలిసి కావలి టికెట్ కోరడం జరుగుతుందని న్యాయవాది మువ్వల రవీంద్ర తెలిపారు.

## గుర్రప్పస్వామి ఆలయంలో ముక్కోటి వేడుకలు



**వింజమూరు,డిసెంబర్23,ప్రభాతవార్త :** వింజమూరులోని నడిమూరులో వేంచేసియున్న శ్రీగురప్పస్వామి, అంకాలమ్మ, నాగవరపమ్మ ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశిని పురస్క రిం చు కొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి కావడంతో సమీప ప్రాంతాల నుండి భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహణా కమిటీ సభ్యులు గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**నెల్లూరు అర్బన్,డిసెంబర్23,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఆర్ధిక సంస్థ,జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం సాయంత్రం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్,జిల్లా రెవెన్యూ అధికారి లవన్న,జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నిర్మలాదేవి,మైనారిటీ కార్పొరేషన్ ఈడి షేక్.హైప,జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య,క్రైస్తవ మతపెద్దలు జి.ఇనయ్య,డేవిడ్ దయాసాగర్ తదితరులు హాజరై కేక్‌ను కట్‌చేసి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవడంతోపాటు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలపించిన భక్తిగీతాలు,సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్ధులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలె ఎంతగానో ఆకట్టుకున్నాయి.బైబిల్ వాఖ్య పఠనంతో ప్రార్ధనలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం హనోక్,క్రైస్తవ పెద్దలు జి.చంద్రశేఖర్,జోసెఫ్,రాయప్ప,స్వామిదాస్,నిర్మల్‌కుమార్,పలువురు పాస్టర్లు క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు



**వరికుంటపాడు,డిసెంబర్23,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథ కాలు అందుతున్నాయని ఉయదగిరి నియో జకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపా ల్‌రెడ్డి అన్నారు.శనివారం మండ లంలోని కాంచెరువు సచివాలయ పరిధిలో మండల పార్టీకన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు,సర్పంచ్‌లు మందలపు మల్లీశ్వరి,శేషం నాగభూషణం,బండారు రమణమ్మల ఆధ్వర్యంలో నిర్వ హించిన గడపగడపకు కార్యక్రమంలో మేకపాటి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గువ్వాడి,కాంచరువు,ఇసుకపల్లి, నల్లబోతులవారిపల్లి గ్రామాల్లో ఆయన గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం జగనన్న అందజేసిన సంక్షేమ పథకాల కరదీపికలను మహిళలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ షేక్.అలీ అహ్మద్,జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, సొసైటి అధ్యక్షులు గుంటుపల్లి రామాంజనేయులు,జిల్లా ఈసి మెంబర్లు మాగంట శ్రీనివాసులు,దొంతిరెడ్డి జయసింహారెడ్డి,నేతలు దాసరి ఎర్రా ఓబయ్య,చెన్నారాయుడు,మధుసూధన్‌రావు, చెన్నకేశవులు,బండారు వెంకటరత్నం,కొండమ్మ,యేదుపాటి సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వారదర్శనంలో శ్రీవరదరాజ స్వామి



**బుచ్చి డిసెంబర్ 23 ప్రభాతవార్త:** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో ము క్కోటి పర్వదినం పురస్కరించుకొని గరు డవాహనంపై శ్రీవరదరాజస్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీ కరించారు. స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండగగా జరిగింది. కార్యక్ర మా లను ఆలయచైర్మన్ పిళ్ళళ్ల సాగర్ పర్యవేక్షించారు.

## భక్తులతో కిక్కిరిసిన విష్ణాలయం



**కావలి, డిసెంబరు 23 ప్రభాతవార్త** ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ భూసమేత శ్రీ లక్ష్మీకాంత స్వామి ఆలయంలోని శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తిని శనివారం భక్తులు దర్శించుకున్నారు. పోలీస్ బందోబస్తు మధ్య భక్తులు క్యూలో నిలబడి స్వామి వారిని దర్శించు కున్నారు. ఆలయ అలంకారాన్ని భక్తులు దర్శించుకుని తరించారు. ఆలయ ప్రాంగణంలోని బంగారు చీరలో రాజ్యలక్ష్మి అమ్మవారిని, ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు జరిగాయి.

**విష్ణుమూర్తిని దర్శించుకున్న బీద, ప్రతాప్‌రెడ్డిలు...** కావలి విష్ణాలయంలోని శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తిని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, డిఎస్పీ వెంకట రమణలు దర్శించుకున్నారు. వారికి వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట మల్లికార్జున కృష్ణమోహన్, ఆలయ వంశపారంపర్య అర్చకులు నారాయణం రామాచార్యులు స్వాగతం పలికి సత్కరించి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్టర్, వైసిపి నేత జనిగర్ల మహేంద్రయాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## దేపూరులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**ఆత్మకూరు ,డిసెంబర్23,ప్రభాతవార్త :** మండలంలోని దేపూరులో ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయాధికారి కిషోర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామన్నారు. పిఎం కిసాన్ ద్వారా ఏడాదికి 6వేల రూపాయలు వంతున రైతు ఖాతాలో జమ చేస్తున్నా రన్నారు. భూసార పరిక్షలకు సంబంధించి హెల్త్ కార్డులు కూడా అందించారన్నారు. వైద్యాధికారి పి.అనూషకుమారి మాట్లాడుతూ ఆయుష్మాన్‌భారత్ ద్వారా 5లక్షల వరకు ప్రజలు ఉచితంగా ఆరోగ్యసేవలు పొందవచ్చని, ఆసుపత్రిలో కాన్పు చేసుకున్న మహిళలకు జననీ సురక్ష యోజనా పథకం కింద ప్రోత్సాహక పారితోషికం , పౌష్టికాహారం, అందజేస్తున్నారన్నారు. జిల్లా బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి మాట ఆలడుతూ కేంద్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి పూర్తి అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మాజీ ఎఎంసి చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ద్వారా అర్హత కలిగిన వారందరికీ ఉచిత గ్యాసపైఉస్ కనెక్షన్ అందిస్తున్నారని పిఎం ముద్ర యోజన పథకం ద్వారా మహిళలకు రుణాలు అందిస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు పొందేలా చర్యలు తీసుకో వాలన్నారు. మండల నాయకులు మల్లిఖార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఆంధ్రప్రదేశ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, మండల నాయకులు , సర్పంచ్ రావిల్ల వెంకటేశ్వర్లు , వైద్యసిబ్బంది, ఉపాదిసిబ్బంది, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా క్రీడలు



**వింజమూరు ,డిసెంబర్23,ప్రభాతవార్త :** వింజమూరులో ని బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 26నుండి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో భాగంగా శనివారం వింజమూరు పట్టణంలో 2కెరన్‌ను ప్రారంభించారు. స్థానిక బంగ్లాసెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజ కవర్గ కోఆర్డినేటర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్రా పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారందరికీ 26నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరిగే క్రీడల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్, టెన్నీకాయిట్, షెటిల్ , బాల్‌బాడ్మింటన్ పోటీలుం టాయ న్నారు. ముందుగా సచివాలయ పరిధిలో పోటీలు నిర్వహించి అక్కడ విజేతలైన వారిని మండల స్థాయి, మండల స్థాయిలో విజేతలైన వారికి జిల్లాస్థాయి అక్కడ విజేతలైన వారిని రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. మొదటి బహుమతి 35వేలు, రెండవ బహుమతి 25వేలు, తృతీయ బహుమతి 10వేలు రూపాయలు అందిస్తారన్నారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారికి లక్ష రూపాయలు ,ద్వితీయ స్థానం 50వేలు, తృతీయ స్థానం 30వేల రూపాయలను విజేతలైన వారికి అందజేస్తారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నల్లగొండ్ల సృజన, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, బిసి బాలుర కళాశాల సంక్షేమాధికారి వెంగళరావ్, బాలికోన్నత పాఠశాల పిజికల్ డైరెక్టర్ రజనీవిలాసిని, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, నాయకులు ఎం.రాజారెడ్డి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, ఎన్.రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నాగూర్ మీరా స్వాముల గంధ మహోత్సవం



**కావలి రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త** కావలి పట్టణం జెండా చెట్టు సెంటర్ వద్ద వున్న శ్రీ హజరత్ గంజేషావలి నాగూర్ మీరాస్వాముల వారి గంధ మహోత్సవం శనివారం రాత్రి ఎంతో వైభవంగా జరిగింది. చంద్రదర్శనం సందర్భంగా శనివారం సాయంత్రం గంధ మహోత్సవ ఆచార సాంప్రదాయాలతో నిషాన్ గోమ్ జెండా ఊరేగింపు జరిగింది. ఈ గంధ మహోత్సవంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు దర్గా కమిటీ బాధ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం విశేష ఆధ్యాత్మిక ప్రార్దనలు, ఫకీర్ బృందం తప్పెట్లు, ఆధ్యాత్మిక గానమేళ, డాన్సు ప్రోగ్రామ్, సినీ పాట కచ్చేరి, గొప్ప కవ్వాలి పోటీలు, కీలు గుర్రాల ఆటపాటలు, మిరుమిట్లు గొలిపే బాణాసంచా, భారీ విద్యుత్ దీపాలతో కనీవినీ ఎరుగని రీతిలో గంధమహోత్సవం జరిగింది. దర్గా కమిటీ బాధ్యులు ప్రజలకు, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ గంధ మహోత్సవంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**వింజమూరు ,డిసెంబర్23,ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన తలపల పోలయ్య శనివారం వింజమూరు నుండి ఇందిరానగర్‌కు ట్రాక్టీపై వెళుతుండగా వెనుకవైపునుండి లారీ ఢీకొనడంతో తీవ్ర గాయా లైనాయి. అటువైపు వెళుతున్నవారు గమనించి 108కు సమాచారం అందించడంతో వారు వచ్చి క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తలకు తీవ్రమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం అందిస్తున్నామని వైద్యులు తెలిపారు.

## రెయిన్‌బో స్కూల్‌లో కోలహాలంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రైన్‌బో స్కూల్‌లో కోలహలంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొన్నారు. చిన్నారులతో,క్రిస్మస్ తాత,చిన్నారులతో ఆమె ముచ్చటించారు.కేకునుకట్ చేసి చిన్నారులకు తినిపించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పిల్లలు చిన్నతనం నుండి బాగా చదవాలని అన్నారు.అనంతరం కరస్పాండెంట్ చిట్టిబాబు,పాస్టర్ క్రిస్మస్ యొక్క విశిష్టతను గురించి వివరించారు. అందరికి క్రీస్తు దీవెనలు అందించారు.ఈకార్యక్రమంలో పిల్లలు కోలహలంగా ఆడిపాడారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఎంపిడిఓ డి.వి నరసింహరావు, కమీషన్ చంద్రశేఖర్‌రెడ్డి,వైసిపి నాయకులు మోర్ల భరత్‌కుమార్,బట్టా ప్రవల్లిక,కరస్పాండెంట్ దినకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## 27 లక్షల రూపాయలతో అదనపు గదులకు శంకుస్థాపన



**బిట్రగుంట, డిసెంబరు 23 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని జిల్లా పరిషత్ బాలికల ప్లస్ 2 ఉన్నత పాఠశాలలో 27 లక్షల రూపాయలతో నిర్మించే రెండు అదనపు గదులకు,స్టేజి నిర్మాణానికి శనివారం స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్టీ బచ్చు కృష్ణకుమార్ సతీమణి బచ్చు సంధ్య భూమి పూజ నిర్వహించారు. ఇటీవల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్లస్ 2 ప్రవేశపెట్టడంతో గదుల కొరత తీవ్రంగా వున్నందున పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్, గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, పలువురు అమర ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ బచ్చు కృష్ణకుమార్‌ను సంప్రదించారు. దీంతో ఆయన ఈ పాఠశాలను పరిశీలించి రెండు అదనపు గదులు, స్టేజి నిర్మాణానికి సహకరిస్తామని చెప్పడంతో భూమి పూజ నిర్వహించారు. ప్లస్ 2 పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్ ఠాగూర్, వైసిపి నేత గండూరు శ్రీనివాసులు, సాయి సేవకులు పాల్గొన్నారు.

## బిట్రగుంట పంచాయతీలో కేంద్ర పథకాలపై అవగాహన



**బిట్రగుంట, డిసెంబరు 23 ప్రభాతవార్త** బోగోలు మండలం బిట్రగుంట పంచాయతీలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రత్యేకాధికారి బంగారురాజు, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డిలు హాజరై పథకాలను లబ్దిదారులు ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఒపిడిఓ అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు,గ్రామసర్పంచ్ శ్రీరాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు

**బిట్రగుంట, డిసెంబరు 23 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషన్ సొసైటీ ఆదరణ కేంద్రంలో శనివారం అనాధల మధ్య కావలికి చెందిన స్వయంపాకుల పవన్‌కుమార్, వైష్ణవిల కుమార్తె నాగమీనాక్షి జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రానికి 5 వేల రూపాయలు విలువ చేసే నిత్యా వసర వస్తువులను అందజేశారు బోగోలు అంగన్ వాడీ సూపర్‌వైజర్ సుభాషిణి, రవికుమార్‌శర్మ, ఆదరణ కేంద్ర నిర్వాహకులు కె.సింహాద్రిరావు, భవానీలు పాల్గొన్నారు.

## బెస్ట్ టాలెంటెడ్ లీడర్ షిప్, బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డులు అందుకున్న దారా



**కావలి రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త** కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, క్రిస్టోలో సంపూర్ణతి ఎవెన్‌జికల్ మిషన్, విజయ హెల్పింగ్ హ్యాండ్ ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా హైద రాబాద్ మూసాపేటలోని హోటల్ దేవి గ్రాండ్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కావలి వెంగళరావుకు చెందిన హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు దారా శ్రీనివా సులు చేసిన పలు సేవా కార్యక్రమాలు గుర్తించి ఆయనకు బెస్ట్ ట్యాలెంటెడ్ లీడర్ షిప్ అవార్డును కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదు గా అందజేయడం జరిగింది. అలాగే బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డును దారా శ్రీనివాసులకు కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా దారాకు మెమోంటోను, ప్రశంసా పత్రాలను అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. దారాకు అవార్డులు రావడం పట్ల ఆయన మిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## సూరిశెట్టి సురేష్ మృతదేహానికి నివాళులర్పించిన పసుపులేటి



**కావలి రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త** కత్తి దాడిలో మృతి చెందిన సూరిశెట్టి సురేష్ మృతదేహాన్ని కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామంలోని వారి నివాసంలో శనివారం పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ఆదేశాల మేరకు ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు సందర్శించి పూలమాల వుంచి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం పసుపులేటి సుధాకర్ తరపునవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుం బానికి అండగా వుంటామని తెలిపారు. పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, టీం పసుపులేటి సభ్యులు పాల్గొన్నారు.

## జనవరి 1నుండి లైఫ్‌సర్టిఫికెట్లు సమర్పించండి



**ఉదయగిరి,డిసెంబర్23,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని సబ్ ట్రెజ రరీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు శ్రీహరి,చత్రపతి శివాజీ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు తమ యానువల్ లైఫ్ సర్టిఫికెట్లను 2024 జనవరి 1 నుండి 2024 ఫిబ్రవరి 21వరకు మాత్రమే లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించాలని జిల్లా అధికారులు గంగాద్రి ఆదేశాల మేరకు ఎస్టిఓ మమత సూచనల మేరకు తెలియజేయడమైనదని ఆయన తెలిపారు.సర్కిల్ మెమో నెంబర్ 34021/2018 ప్రకారంపెన్షన్ దారులు ఆంధ్రప్రదేశ్ ట్రెజరరీ శాఖ వారు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు పాటించాలని ఆయన తెలిపారు.శాఖపరమైన సవరించిన ఉత్తర్వుల ప్రకారం పెన్షన్ దారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా తగిన సమయంలో లైఫ్‌సరిఫికెట్లను అందించినట్లయితే పెన్షన్ దారులకు వారివారిఖాతాల్లో పెన్షన్ జమచేయబడుతుందని లేనిపక్షంలో సాంకేతిక సమస్యలతో పెన్షన్ ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు.సవరించిన జీవో నిబంధనల ప్రకారం ప్రతి పెన్షన్‌దారుడు ఉదయగిరిలోని ట్రెజరరీ కార్యాలయాన్ని సంప్రదించి తగిన సూచనలు పొంగలరని తెలిపారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన వైసిపి నేతలు

**సీతారామపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని చిననాగంపల్లి పంచాయితీ సర్పంచ్ మునగల రామచంద్రారెడ్డి మేనత్త చెరుకుపల్లి కొండమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా శనివారం మృతిచెందారు. మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి,బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి అల్లూరురాజులు ఆమె పార్దివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సర్పంచ్ మునగల రామచంద్రారెడ్డిని ఓదార్చారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులున్నారు

## యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది



**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు పలికారని, ఆ పాదయాత్ర చరిత్రలో దిగ్విజయంగా నలిచిపోయిందని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజానాయుడు, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్‌లు కొనియాడారు. శనివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గిరిధర్‌రెడ్డి, రాజా నాయుడు, సాబీర్ ఖాన్‌లు విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర చేపట్టిన తర్వాత ఆ యాత్రపై విమర్శలు చేసిన వైసీపీ నేతలు, వారిపై వారే నోరు మూసుకున్నారన్నారు. నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకేష్ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మొత్తం 226 రోజుల పాటు 3100 కిలోమీటర్ల పాటు పాదయాత్ర సాగిందన్నారు. యువగళం పాదయాత్రకు అధికార పార్టీ నేతలు, మంత్రులు రకరకాలు అడ్డంకులు, ఆంక్షలు సృష్టించారని కానీ ప్రజలు మాత్రం తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి యువగళం పాదయాత్రను విజయవంతం చేశారన్నారు. రూరల్ నియోజకవర్గంలో నారా లోకేష్ పాద యాత్రలో అశేష ప్రజావాహిని పాల్గొనిందన్నారు. టీడీపీ, జనసేనల కూటమి 160 సీట్లు గెలవడం ఖాయమన్నారు. పాదయాత్రలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ సైకో పాలన అంతమొందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.టీడీపీ నేతలు తాటి వెంకటేవ్వర్లు, సాబీర్‌ఖాన్, జలదంకి సుధాకర్, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, మన్నెం పెంచల్ నాయుడు, కనుపర్తి గంగాధర్, అల్లాభక్షు పాల్గొన్నారు.

## ఎస్సీసెల్ కార్యదర్శిగా యరమాల

**వలేటివారిపాలెం డిశంబరు 23, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైఎస్సార్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శిగా వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెంకు చెందిన పాత్రికేయులు యరమాల నాగభూషణం నియమితులయ్యారు.ఈ నియామకం పట్ల ఎస్సీ నాయకులు అయ్యన్న, ముప్పవరపు కిషోర్, గ్యారా మనోహర్,నరసయ్య తదితరులు నాగభూషణంను అభినందనలు తెలిపారు.ఇందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహపూరిత వాతావరణంలో పోటీలు సాగాలి



**కోవూరు, డిసెంబరు 23ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర పోటీలు స్నేహపూరిత వాతావరణంలో జరిగేలా గ్రౌండ్ ఇన్‌చార్జులు, సచివాలయ కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఈ పోటీలకు సంబంధించిన గ్రౌండ్ ఇన్‌చార్జులు, సచివాలయ కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం ఈ పోటీలకు సంబంధించి 9 క్రీడా మైదానాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రారంభం రోజున కబడ్డీ పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడలు ఈ నెల 26న ప్రారంభమయి జనవరి 9వ తేది వరకు సాగుతాయన్నారు. ఈ ఐదు క్రీడలకు సంబంధించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారుల టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, వారంతా ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏయే రోజు ఏయే పోటీలు నిర్వహించాలో ప్రణాళికలు రూపొందించారు. ఈ సమీక్షలో మండల విద్యాశాఖ అధికారులు రహీమ్ , వై. చెంచులక్ష్మమ్మ, ఫిజికల్ డైరెక్టర్లు రమణయ్య, మధుసూదన్‌రావు, దేవిక , తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు కోవూరు జనసేన మద్దతు



**కోవూరు, డిసెంబరు 23ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టుకు సంబంధించి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న నిరసన దీక్షలు శనివారం 12వ రోజుకు చేరుకున్నాయి. వీరికి మద్దతుగా కోవూరు మండల జనసేన అధ్యక్షుడు అల్తాఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నేతలు జి. హరికుమార్‌రెడ్డి, సీహెచ్ శ్రీనివా సులురెడ్డిలు పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలకు తమ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి పాలాభిషేకం చేసిన చేతులతోనే పెట్రోల్ పోసే విధంగా పరిపాలిస్తున్నాడన్నారు. ముఖ్యమంత్రికి మహిళల కష్టం తెలియదన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పక్క రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే లేదన్నారు. పవిత్రమైన ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఇలా రోడ్డు మీద అవస్థలు పడడం ఈ ముఖ్యమంత్రికి మంచిది కాదన్నారు. రానున్న ఎన్నికల్లో వీరి ఘోష్ట అధికార పార్టీకి తప్పక తగులుతుందన్నారు. సత్వరమే వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో జనసేన ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్ బాషా, బుచ్చి మండల అధ్యక్షుడు మాధవ్, జిల్లా ఐటీ వింగ్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనసైనికులు సోలంబాబు, రఘు, బాబి, సంతోష్, సందీప్, తదితరులు ఉన్నారు.

## కృత్రిమ మేదస్సుపై అవగాహన సదస్సు



**కోవూరు, డిసెంబరు 23ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీరింగ్ విద్యార్థులకు టెక్నికల్ టాక్ ఆన్ వీఐ టూల్స్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా కృత్రిమ మేదస్సును ఎంతగానో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. దీంతో పాటు ఈ కృనరతిమ మేదస్సుకు సంబంధించిన కోడింగ్ కూడా పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సు సీఎస్ఈ విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశం ఉంటుందని సీఎస్ఈ విభాగాతిపతి వి. గాయత్రి తెలిపారు. రిసోర్స్ పర్సన్‌గా డి. వెంకటసాయి, సమన్వయకర్తలుగా డి. రమేష్, చిట్టిబాబులు వ్యవహరించారు.

## రాష్ట్ర అగ్రి మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డిని కలిసిన దొడ్డంరెడ్డి



**కోవూరు, డిసెంబరు 23ప్రభాతవార్త :** రాష్ట్ర అగ్రి మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి దంపతులు దైవదర్శనం కొరకు తిరుమలకు వెళ్తూ మార్గమధ్యంలో కోవూరు జాతీయ రహదారిలోని నెల్లూరు గ్రాండ్ వద్ద వారిని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన పలు విషయాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇందకూరుపేట కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ ఎం. శ్రీనివాసులురెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, పాటూరు వారునడ సభ్యులు పి. ప్రసాద్‌లు ఉన్నారు.

## అమరావతి కిడ్స్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**పొదలకూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలోని అమరావతి కిడ్స్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలుత పాఠశాల ఆవరణంలో క్రిస్మస్ చెట్టును ఏర్పాటు చేసి కేకును కట్‌చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.సురేష్ మాట్లాడుతు జీసస్ పుట్టిన రోజును ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది జరుపుకునే పండుగని సమాజంలోని అసమానతలు తొలగించి ప్రజలను చైతన్య పరచుటకు దైవదూతగాఈ లోకానికి ఒక గుర్రెల కాపరీగా వచ్చాడని తెలియజేశారు. తమ పాఠశాలలో అన్నికులాల మతాలకు అతీతంగా అన్ని పండుగలను ప్రాధాన్యతతో నిర్వహించి వాటి విశిష్టతను విద్యార్దులకు వివరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్దులకు వివరించారు. అనంతరం విద్యార్దులు ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అమరావతి ఇంగ్లీషు మీడియం విద్యార్దులు క్రిస్మమస్ వేషదారణలో మండలంలోనే అత్యంత ప్రాముఖ్యతను పొంది అందర్ని ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలో విద్యార్దులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై జగనన్న ప్రత్యేక దృష్టి

**సీతారామపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి ఉపయోగపడే విధంగా డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తు విద్యార్థినులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రిజగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరెక్టర్ పి.సి అల్లూరు రాజులు కొనియాడారు. శనివారం మండలంలో పర్యటించిన వారు విలేఖర్లతో మాట్లాడుతు ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో 62 వేల ఇంటర్‌యాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్,45 వేల స్మార్ట్ టివిలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.గతంలో ఏముఖ్యమంత్రి కూడా ప్రభుత్వ పాఠశాలల మీద దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు.ఈనేపద్యంలోముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలనే ఉద్దేశంతో నాడునేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలుమార్చివేసేశారని అన్నారు. విద్యాకానుక ద్వారా నాణ్యమైన విద్య ,వస్తువుల పంపిణి చేయడమే కాకుండా జగనన్న గోరుముద్ద ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో వైసిపి యూత్ నాయకులు బాల గిరి కృష్ణమరాజు,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త సురేష్‌కు నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి



**కావలి,డిసెంబరు 23 ప్రభాతవార్త** కావలి ముసునూరు ఆటోనగర్‌లో హత్యకు గురైన టిడిపి కార్యకర్త సూరిశెట్టి సురేష్ మృతదేహాన్ని శనివారం కావలి టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామంలోని మృతుడు నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా వుంటామని హామీ ఇచ్చారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు మృతదేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు.

## టిడిపి నాయకులు సురేష్ మృతదేహంపై టిడిపి జెండా కప్పిన మాలేపాటి



**కావలి, డిసెంబరు 23 ప్రభాతవార్త** టి డిపి నాయకులు సూరిశెట్టి సురేష్ మృత దేహంపై టిడిపి జెండాను కప్పి టిడిపి కా వలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సు బ్బానాయుడు కన్నీరు పెట్టారు. శనివారం మన్నంగిదిన్నె గ్రామానికి టిడిపి నేతలతో మాలేపాటి వెళ్లారు. మృతదేహంపై పూల మాల వుంచి నివాళులర్పించారు. టిడిపి సీనియర్ నాయకులు సూరిశెట్టి సురేష్ మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులకు టిడిపి అండగా వుం టుందన్నారు. మాలేపాటి వెంట టిడిపి రూరల్ మండల ఇన్‌చార్జ్ ఆవుల రామకృష్ణ, మన్నంగిదిన్నె గ్రామ పార్టీ నేత మోర్ల వెంకట్రావు, టిడిపి నేతలు యన్నాబత్తిన శ్రీనివాసులు, మక్కి శ్రీహరి, వాయిల శ్రీనివాసులు, వాయిల తిరుపతి, వాయిల కనకయ్య, ఆవుల యాకోబు, మోర్ల సురేష్‌గౌడ్, నాసిన ప్రసాద్, అప్పాడి శ్రీను, పెనుబాపల వెంకటేశ్వర్లు, లేళ్ళపల్లి శ్రీహరి, వెంకయ్య, ఉదయగిరి కోటేశ్వరరావు, బ్రహ్మయ్య, రమేష్, గొట్టిపాటి రాము, బి.వి.సురేంద్ర, పాల్గొన్నారు.

## ఆర్ధిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** ఆర్ధిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. పోలీసుల సమాచారం మేరకు.. మూలాపేట బ్రాహ్మణవీధికి చెందిన శ్రీనివాస తేజ(33),వెంకటేశ్వరిలు దంపతులు. వారు 2017 లో ప్రేమ్ వివాహం చేసుకున్నారు. వారికి కుమారుదున్నారు. శ్రీనివాసతేజ నగరంలోని ఓ ప్రైవేటు హైస్కూల్‌లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో అనారోగ్యంతో నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉండటంతో చెన్నైలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో చేరారు. ఎడమ వైపు నరాలు చిట్లిపోవడంతో మాట్లాడడం కష్టతరంగా మారింది. ఆర్ధిక ఇబ్బందులు అతనిని భాగా కృంగదీశాయి. ఈ నేపధ్యంలో తన తల్లి ముక్కోటి రోజు చనిపోయారని అదే రోజు తాను చనిపోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల 22వ తేదీ గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టాడు. ఇంట్లో అపస్మారక స్థితిలో ఉన్న శ్రీనివాసతేజ నోట్లో నుంచి నురగలు రావడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటీన ఆయనను నగరంలోని ఓ ప్రైవేటుకు తరలించారు. అక్కడ నుంచి నారాయణ హాస్పిటల్‌కు తరలించారు. ఆర్ధిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో అక్కడ నుంచి జీజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాసతేజ శనివారం మృతిచెందారు. ఈ మేరకు మృతుని భార్య వెంకటేశ్వరి చిన్న బజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు హాస్పిటల్‌కు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తరలించి కేసు నమోదు చేస్తున్నామని ఎస్సై సైదులు తెలియజేశారు.

## దివ్యాంగులకు దుప్పట్లు, చీరలు పంపిణీ

**కావలి రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త** సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు కుమారుడు అవినాష్ చౌదరి,కోడలు ప్రవలికల కుమార్తె ఆద్యచౌదరి మొదటి పుట్టిన రోజు సందర్భంగా కావలి ముసునూరు దివ్యాంగుల కాలనీలో 50 మంది దివ్యాంగులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు సూచనలతో కండ్లగుంట మధుబాబునాయుడు చీరలు ,దుప్పట్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఎక్కడెక్కడో పెద్దపెద్ద హోటల్స్‌లో పుట్టిన రోజులు జరుపుకోవడం కంటే ఇలాంటి పేద వికలాంగుల కాలనీలో తన మనుమరాలు ఆద్యచౌదరి జన్మదినం జరుపుకోవడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు. మండవ వెంకట్రావు మాట్లాడుతూ కండ్లగుంట మధుబాబునా యుడు నందమూరి బాలకృష్ణ జన్మదినం రోజు, స్వర్గీయ ఎన్టీఆర్ వర్దంతి రోజు, వారి పిల్లల పుట్టిన రోజులు, కరోనా కష్టకాలంలో దివ్యాంగులకు నిత్యావసర వస్తు వులు, దుప్పట్లు అంద జేయడం చాలా సంతోషంగా వుందని ఆయనను ఆదర్శంగా తీసు కొని దివ్యాంగులకు సేవ చేయాలని కోరారు. దివ్యాంగులు పాల్గొన్నారు.

వార్త CLASSIFIEDS వార్త
VAARTHA CLASSIFIEDS

FOR SALE
★ NEWLY CONSTRUCTED APARTMENT ISKON CITY Nellore Sale. Ready to Occupy. Loane facility .owner. 8142961601.
(Ro.No.41966)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగాపాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## శ్రీ ప్రసన్నుడి సన్నిధిలో రాజ్యసభ సభ్యులు బియంఆర్, ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**బిట్రగుంట, డిసెంబరు 23 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వ రస్వామి సన్నిధిలో శనివారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వారదర్శనాన్ని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో సహా పలు వురు విఐపిలు దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వాదాన్ని పొందారు. దర్శనం అనంతరం విలేకర్లతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషా లతో, అష్టఐశ్వర్యాలతో వుండాలని, నియోజకవర్గంలో పంటలు పండి రైతులు సుఖసంతోషాలతో వుండాలని తాము భగవంతుడిని కోరుకున్నట్లు వెల్లడించారు. ముక్కోటి ద్వారదర్శనం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి తాను దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా వుందని బీద మస్తాన్‌రావు తెలి పారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే ఈ దేవస్థానంలో భిన్నంగా కొత్తగా అభి వృద్ధి కార్యక్రమాలు ఆగమ శాస్త్ర ప్రకారం నిత్యపూజ కైంకర్యాలు నిర్వహించడం వల్ల భక్తులు అధిక సం ఖ్యలో పర్వదినాల సమయాలలో విచ్చేయడం జరుగుతుందన్నారు. ఈ దేవస్థానంలో నిరంతరంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నది తమ ఉద్దేశమన్నారు. అంతకుముందు ఆలయ మర్యాదలతో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావుని, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిలను ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం పాలకమండలి సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, నియోకవర్గానికి చెందిన వైసిపి నేతలు పాల్గొన్నారు.

## టెన్నిస్ సింగిల్స్ పోటీల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థి



**కావలి రూరల్, డిసెంబరు 23 ప్రభాత వార్త** విక్రమ సింహపురి యూనివర్సిటీ స్థాయిలో జవహర్ భారతి డిగ్రీ కళా శాలలో నిర్వహించిన టెన్నిస్ సింగిల్స్ పోటీలలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల వి ద్యార్థిని కె.కార్తీక విజయం సాధించింది. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, డైరెక్టర్ జానకిరాం, ప్రిన్సిపాల్ పి.వి.రావులు మాట్లాడారు. తమ విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యతో పాటు క్రీడలకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థిని కార్తీకను అభినందించారు. ఎన్‌ఎసిసి ప్రిన్సిపాల్ యం.రవికాంత్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తిరుపాలు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.12.5లక్షలు

**వలేటివారిపాలెం డిశంబరు 23. ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు. ఈ శనివారం సా ్వమివారికి రూ.12,57,231లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.8,750లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.25,480లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.29,325 లు, వా హనపూజల వలన రూ.3,160లు, ప్రత్యేకదర్శనం రూ.2,07,400లు, స్ధలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,000లు, రూముల అద్దెలు రూ.27,460లు, కవర్లు అమ్మకం వలన రూ.4,800 లు, అన్నదానం నిమిత్తం రూ.7,12,880లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,07,710లు, విరాళాలు వలన రూ.29,266లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

**వెంకటస్వామి విరాళం రూ.1లక్ష:** పోలినేనిపాలెంకు చెందిన అనుమోలు వెంకటస్వామి అనే దాత స్వామి వారికి శనివారం రూ.1లక్ష నగదును విరాళంగా అందచేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డ సమక్షంలో ఆలయ అధికారి శ్రీనివాసరావుకు అందచేశారు. ఇందుకు ఆయనను ఎమ్మెల్యేతోపాటు ఆలయ అధికారి అభినందించారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణి



**బిట్రగుంట, డిశంబర్23, ప్రభాతవార్త:** బోగోలు మండలం తాళ్ళూరు గిరిజన కాలనీలో శనివారం గిరిజనులకు కాంగ్ర యువనేస్తం వ్యవస్థాపక అద్యక్షుడు కాంగ్ర సతీష్‌నాయుడు సహకారంతో గిరిజనులకు దుప్పట్లు పంపి ణిచేశారు. చలిగాలుల తీవ్రతకు గిరిజనులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని రాష్ట్ర యానాది సంఘాల మహా కూటమి అద్యక్షుడు బాపట్ల వెంకట పతి ఆయన దృష్టికి తీసుకుపోవడంతో స్పం దించి అందజేసిన దుప్పట్లను వెంకటపతి పంపణిచేశారు. గిరిజనకాలనీలో యానాదులకు నివేసన స్తలాలు పక్కాగృహాలు మంజూరుకాక ఇబ్బందిపడుతున్నందున ప్రభుత్వం స్పందించి చర్యలుతీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. దుప్పట్లు పంపిణిచేసిన దాతను ప్రశంశించారు. కాంగ్ర యువనేస్తం సభ్యులు ఫీట్ల ప్రత్యూష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన విష్ణాలయాలు



**జలదంకి, డిశంబర్23, ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగ శనివారం మండలంలోని వి ష్ణాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. తెల్లవారు జామునుంచే దైవదర్శనంకోసం భక్తులు క్యూలైన్లలో బారులుతీరారు. జలదంకి చెన్నకేశ వస్వామి, బ్రాహ్మణక్రాక వేణుగో పాలస్వామి ఆలయాలవద్ద రద్దీనెల కొంది. స్వామివార్లను ఉత్తర ద్వారం నుంచి దర్శించుకుని భక్తులు తరించారు. ఈసందర్భంగ గోవిందనామ స్మరణతో ఆయా ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి. గోత్రనామాలతో అర్చకులు అభిషేకాలుచేశారు. తీర్ధప్రసాదాలు అందజేశా రు. గ్రామాల వీధులలో స్వామివారి ఉత్స వం జయ, జ య ద్వానాల మద్య సాగింది. గడప, గడపన స్వామివారికి కాయా, కర్పూరం సమర్పించి నీటిని వారపోసి మొక్కుకున్నారు. ఈవేడుకలకోసం ఆలయాలవద్ద ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ తగు ఏర్పాట్లుచేసి నిర్వాహకులు తగు ఏర్పాట్లుచేశారు. జలదంకిలో వైసిపి నాయకురాలు తిప్పారెడ్డి ఇందిరమ్మ, బ్రాహ్మణక్రాకలో వంటేరు శివకుమార్‌రెడ్డి ఆద్వర్యంలో ఈవేడుకలు జరిగాయి.

## వైభవంగా ముక్కోటి



**కోవూరు, డిసెంబరు23ప్రభాతవార్త :** కోవూరు లోని గాందీపార్కు సెంటర్‌లో వెలసియున్న శ్రీ కొదండస్వామివారి దేవస్థానంలో శనివారం ము క్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారి ద్వార దర్శనం కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అంతకముందు ఆలయంలో స్వామివారికి అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని పూలంగిసేవ ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దండి సుబ్బమ్మ కుమారులు దండి శ్రీనివాసులు, మమత దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవరించారు. ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి దర్గయ్య, దండి మధుసూదన్‌రావ్, దండ మల్లికార్జున్‌రావ తదితరులు ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై ఉదయగిరిలో అవగాహన ర్యాలీ

**ఉదయగిరి, డిసెంబర్23, ప్రభాతవార్త** ఉదయగిరిలోని ఎంపిడివో కార్యాలయ పరిధిలో డిసెంబర్ 26నుండి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీవిద్యార్థులచే జిల్లా జడ్పిసిఈవో చిరంజీవి ట్రైల్‌రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఉదయం 10గంటలకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించిన ఆయన పత్రికా విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఆంధ్రరాష్ట్ర క్రీడాకారులకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 15సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరూ అర్హులేనన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో 5రకాల ఆటల పోటీలు నిర్వహించబడతాయని, అందులో విజేతలైన వారు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. అనంతరం క్రీడాకారులతో 2కె రన్‌నిర్వహించిన ఆయన స్థానిక గవర్నమెంట్ హైస్కూల్, మేకపాటి డిగ్రీ కళాశాల మైధానంలో ప్రజాప్రతినిధులతో కలిసి ఆటల పోటీలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రతి విద్యార్థినీ విద్యార్థులు సంసిద్ధులై ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, జడ్పిటిసి సభ్యులు మోడి రామాంజనేయులు, ఎంపీపీ మూలే పద్మజ వినయ్‌రెడ్డి, ఎంపిడివో డి.ఈశ్వరమ్మ, ఎంఈవో తోట శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసరాజు, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, వైసీపీ మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, వైసీపీ నాయకులు కల్లూరువెంకటేశ్వర్లు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాజుల షర్ఫుద్దీన్, పంచాయతీ సర్పంచ్ సాంబ్రాజ్యం, ఈవోపిఆర్డి మల్లికార్జున, ఎంపిటిసి మట్ల శాంతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కోదండరామస్వామి ద్వారదర్శనం



**కోవూరు, డిసెంబరు23ప్రభాతవార్త :** కోవూరులోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో వెలసియున్న కోదండరామస్వామి ద్వార దర్శన కార్యక్రమాన్ని శనివారం ముక్కోటి పర్వదినం సందర్భంగా ఆయల ప్రధాన అర్చకులు నాగరాజచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా కోదండరామునిఈ ముక్కోటి పర్వదినం సందర్భంగా చత్రం పట్టి హనుమంతుడు ఆహ్వానించే విధంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ప్రతిమలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతకముందు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలను చేపట్టారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు జయప్రకాష్ స్వామి, సుబ్బయ్యస్వామి, నందకుమార్‌స్వామి భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్‌నే ముఖ్యమంత్రి లక్ష్యం



**కోవూరు, డిసెంబరు 23ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం పెళ్లకూరు కాలనీ సచివాలయం–2 పరిధిలో శనివారం ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో ఆంధ్రప్రదేశ్‌ను రోల్‌మోడల్‌గా నిలిపారన్నారు. గతంలో ఈ ఆరోగ్యశ్రీకార్డు కింద కేవలం 5 లక్షలు మాత్రమే ఉండేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దానిని 25 లక్షలకు పెంచి పేదల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పించారన్నారు. ముఖ్యంగా ఈ ఆరోగ్యశ్రీ కార్డు కింద ఆసుపత్రుల సంఖ్యను పెంచి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని మరింత చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్యమిత్రలు ఇంటింటికీ వెళ్లి ఈ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఏ విధంగా వినియోగించుకోవాలో అవగాహన కల్పి స్తారన్నారు. గతంలో ఈ ఆరోగ్యశ్రీ కార్డు కింద 1559 రోగాలు మాత్రమే ఉండేవని, ముఖ్యమంత్రి దానిని 3257 జబ్బులను అందులో చేర్చారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికే వైద్యులను పంపించి మెరుగైన వైద్యసేవలు అందించేలా ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేయడమే కాకుండా కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని వారికి అందిస్తూ ఖర్చులకు సైతం వెనుకాడకుండా ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని మరోసారి నిరూపించారన్నారు. ప్రతిపక్షాలకు ముఖ్యమంత్రి చేస్తున్న వినూత్న పథకాలు చూసి కళ్లు బైర్లు కమ్మాయన్నారు. వారు ఎన్ని అవాకులు చవాకులు పేలినా మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పీఠం ఎక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసా ద్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, జిల్లా వైసీపీ యువజన విభాగం కార్యదర్శి సాయియశ్వంత్‌రెడ్డి. జగదీష్, ,వైసీపీ నేతలు ఎం. చిరంజీవి, జెబేర్ బాషా, శివకుమార్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, నేతలు నాగరాజు, గుంజి భాస్కర్, వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ నిరం జన్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వారునడ సభ్యులు ప్రసాద్, కోవూరు సీఐ డి. వెంకటేశ్వరరావు, ఉన్నారు.

## నలంద ఈటెక్నో స్కూలులో ప్రీక్రిస్మస్ వేడుకలు



**కావలి రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లోని నలంద ఈటెక్నో స్కూలులో శనివారం ప్రీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ ఫరీదాబేగం మాట్లాడారు. క్రీస్తు జననం, ఆయన అనుసరించిన విధానం, ప్రజలపై ఆయన చూపిన ప్రేమ, కరుణ, దయ ఎనలేనిదని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. నలంద విద్యాసంస్థల చైర్మన్ యం.డి.మజహర్, డైరెక్టర్ వసీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన జడ్జి




**ఉదయగిరి, డిసెంబర్23, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామంలోగల గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి హైస్కూల్లో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఉదయగిరి సివిల్‌కోర్టు జెడ్జి జె.అంజయ్య నిర్వహించారు. మండల న్యాయాధికారి సేవాసంస్థ వారు నిర్వహించిన విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు స్కూల్ దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాల్య వివాహాలపై నోటరీ, చెక్కులు, 14 సంవత్సరాలలోపు పిల్లలచేత పనిచేయించడం లాంటి విషయాలపై విద్యార్థినీ విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. అంతేకాకుండా యుక్తవయస్సులో విద్యార్థినీ విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, ప్రతి విషయానికి తల్లిదండ్రులతో పంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి, స్కూల్ హెచ్‌ఎం ఎం.వెంకటేశ్వర్లు, షేక్.రియాజ్, అడుసుమల్లి వెంకటేశ్వర్లు, రెడ్డిబత్తిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరయు రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలు



**నెలూ ్లరు, డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య** చిరంజీవి యువత గౌరవాధ్యక్షులు, సరయుహీరో షోరూం అధినేత అప్పల రాజ్‌కు మార్ జన్మదినోత్స వ వేడుకనలు శనివారం నగరంలోని స్థానిక ఆయన నివాసంలో అభిమానులు, చిరంజీవియువత నాయకులు ఘనంగా నిర్వహించారు. 150కేజీల భారీ కేక్‌ను కట్ చేయించి వారి ఆనందాన్ని చాటుకున్నారు. అలాగే నగరంలోని ఆత్మకూరు బస్టాండు, మార్కెట్‌సెంటర్, అన్నమయ్యసర్కిల్, బాలాజీనగర్, వేదాయపాలెం సెంటర్‌లలో అభిమానులు అన్నదాన, వస్త్రదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రాజ్‌కుమార్ మాట్లాడుతు తమపై అభిమానంతో సేవా కార ్యక్రమాలు చేపడుతున్న అందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు. పేదలకు సేవ చేయటంకు ఎంతగానో సంతోసాన్ని ఇస్తుందని, ఇందులో భాగంగా నేడుప్రీ క్రిస్మస్ వేడకల్లో భాగంగా బాలాజీనగర్, బర్మషాలగుంట, కపాడిపాలెం, వెంకటేశ్వరపురం తదితర ప్రాంతాల్లో 2100మంది పేద మహిళలకు వస్త్రాలను పంపిణీ చేయనున్నామన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడమే ద్యేయంగా విధులు నిర్వహిస్తామన్నారు. అనంతరం చిరంజీవి యువత నాయకులు ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. యువత రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్, కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు మార్కుట్ సురేష్, నాయకులు గుగ్ర కిషోర్‌బాబు, ప్రసాద్‌యాదవ్, వరుణ్‌చిన్నా, ప్రసాద్‌రాజు, హాల్‌మార్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి డిసెంబర్ 23 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శుక్రవారం బుచ్చిరెడ్డిపాళెంనగరపాలక పంచాయితీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గడగడపకు కార్యక్రమంలో ప్రజలు కొన్ని సమస్యలు అడిగారు అందువల్ల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గాంధీనగర్ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయాలు నుడాలో మంజూరు చేయించడం జరిగిందని చెప్పారు. అలాగే ఇస్కపాళెం స్టాంగ్ వాటర్ డ్రైన్‌కి ప్రోటక్షన్ వాల్స్ కి నిధులు మంజూరు చేసి ఆ పనికి కూడా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో ఏ మండలంలో లేని విధంగా బుచ్చిరెడ్డిపాళెంలో అప్కో చేనేత వస్త్రాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు , టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, సచివాలయాలకన్వీనర్ మోర్ల మురళీ, వైస్‌చైర్‌పర్సన్ కోటంరెడ్డిలలితారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లు కంటా అనంతమ్మ, చీర్ల ప్రసాద్‌యాదవ్, బిట్రగుంట ప్రమీలమ్మ, బెళ్లం మల్లారెడ్డి, పుట్టా లక్ష్మీకాంతమ్మ, మోర్ల జయంతి, రాచూరుసత్యనారాయణ, కోడూరు మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, ఇన్నమూరి నరసింహరావు, జొన్నవాడ దేవస్దానం ట్రస్టు బోర్డు మెంబర్ గుంటూరు కామేశ్వరమ్మ, గుంటూరు వెంకటేశ్వర్లు, మోర్ల భరత్‌కుమార్, చింతం చలపతి బట్టా విల్సన్, బట్టా ప్రవల్లిక వైసిపినాయకులు పాల్గోన్నారు.

## టీడీపీ జనసేన కూటమిని గెలిపించండి



**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలో కూటమిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ శాసనమండలి సభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు. కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్ నుంచి లక్ష మందితో మాటామంతి ఒక్కడే ఒంటరిగా కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు. అనంతరం దారి పొడవన కనిపించిన ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారితో మాటలు కలుపుతూ ముందుకు సాగారు.

## కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ప్రజా మద్దతు కోరుతూ నిరసన




**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్23, ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 26వ తేదీ నుండి జరగనున్న నిరవధిక సమ్మెకు ప్రజలందరి మద్దతును నిరసనకార్యక్రమం చేపట్టారు. శనివారం నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేయుచున్న మంచినీటి సరఫరా కార్మికులు ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో స్వతంత్ర పార్కు నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూఇయన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు జగన్‌చేసిన వాగ్దానం మేరకు పర్మినెంట్ చేయాలని డిసెంబర్ 26వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో పాదయాత్ర చేస్తూ అసెంబ్లీ సాక్షిగా జగన్మోహన్‌రెడ్డి స్పష్టంగా అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చార న్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు పూర్తి అవుతున్నా ఇంతవరకు పర్మినెంట్ చేయలేదన్నారు. గడిచిన కాలంలో అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి విజ్ఞప్తులు ద్వారా నిరసన తెలిపినప్పటికీ నిమ్మకు నరెత్తనట్లు వ్యవహరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పనిచేసే అన్ని విభాగాల కార్మికులు డిసెంబర్26వ తేదీ నుండి విధులు బహిష్కరణ చేపడతారని పేర్కొన్నారు. మంచినీటి సరఫరా కార్మికులు సైతం విధులు బహిష్కరిస్తారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించిఇచ్చిన హామీ మేరకు కార్మికులను పర్మినెంట్ చేసే దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి ఎం.అశోక్, మంచినీటి సరఫరా విభాగం అధ్యక్ష కార్యదర్శులు ముని, మోహన్‌బాబు, బాలు, ఎం.శ్రీనివాసులు ,కృష్ణ, సురేంద్ర, మారుతి, లోకేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వంటేరుకు డాక్టరేట్ ప్రదానం



**కావలి, డిసెంబరు 23 ప్రభాతవార్త** కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి గత 30 సంవత్సరాలుగా రాజకీయాలలో ప్రజలకు విశేష సేవలందించినందుకు బెస్ట్ టాలెంటెడ్ లీడర్ షిప్ అవార్డును, డాక్టరేట్‌ను అందజేశారు. హైదరాబాద్‌లో ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, క్రిస్టోలో సంపూర్ణత ఎవెంజికల్ మిషన్, విజయ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సంస్థలు సంయుక్తంగా శుక్రవారం రాత్రి వంటేరుకు డాక్టరేట్‌ను ప్రదానం చేసి సత్కరించారు. ప్రజలకు కావాల్సిన అభివృద్ధి పథకాల ఫలాల్ని అందజేసి ప్రజల మన్ననలు పొందారు. అంతేకాకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో వంటేరు సుస్థిర స్థానం సంపాదించు కున్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ప్రశంసల్ని అందుకోవడం తెలిసిందే. ఎంటెక్ గోల్డ్‌మెడలిస్ట్ ఉన్నత విద్యను అభ్యసించి వ్యాపార, రాజకీయ రంగంలో వంటేరు తన ప్రత్యేక తను చాటిచెప్పారు. దీంతో పలు సంస్థలు వంటేరుని అభినందించి డాక్టరేట్ అందజేశారు. వంటేరు డాక్టరేట్ అందుకోవడంతో తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల్లోని ప్రముఖులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.

## బృందావనం వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న బీద, ప్రతాప్‌రెడ్డి



**కావలి, డిసెంబరు 23 ప్రభాతవార్త** ముక్కోటి ఏకాదశి సందర్భంగా కావలి పట్టణ బృందావనం హౌసింగ్ కాలనీ ఆవరణలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామిని రాజ్యసభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి ఆర్డీవో శీనానాయక్ దంపతులు, డిఎస్పీ వెంకట రమణలు దర్శించుకున్నారు. బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్మాల్యాద్రి, ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి స్వాగతం పలికారు. దుశ్శాలువాలతో సత్కరించి తీర్ధప్రసాదాలు అందజేశారు. బృందావనం వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణంలోని భక్తులు దర్శించుకున్నారు.